శ్రీ యల్.వి. నాయుడుగారు, గవాయి గోవిందరాజులునాయుడుగారు



౧. భిక్షుకి—భిక్షుకుడు





౨. బైరాగి వేషము



౩. బర్మా "పోంగి"





౪. నవాబ్ వేషము

పూర్వము చెన్నపురి ఆంధ్రనాటకసభాసభ్యులును, ప్రస్తుత మాంధ్రమహాసభాసభ్యులు నైన శ్రీ యల్. వి. నాయుడుగారు చెన్నపురి నాటకరంగమున సుప్రసిద్ధ నటకులు. హాస్యరసపూరితము లగు పాత్రలను నిర్వహించుట యందు మైసూరు గుబ్బి నాటకసమాజ స్థాపకు లగు వినోదరత్నాకర వీరన్నగారితరువాత వీరినే చెప్పవచ్చును. పాత్రరచనానైపుణ్యము వీరిసొమ్ము. భావప్రకటనయం దసమానులు. విద్యావంతులు. సరళస్వభావులు. ఈ ప్రకటింపబడిన చిత్రములు వీరి విచిత్రవేషధారణయొక్క చిత్రపటములు. ఇందు వీ రనేకబహుమతుల బడసిరి. మొదటి చిత్రపటమునందు వీరు భిక్షుకి వేషమును ధరించియున్నారు.

మొదటిచిత్రములో ఫిడేలు వాయించుచున్న భిక్షుకుని వేషమును ధరించినవారు గవాయి గోవిందరాజులు నాయుడుగారు. వీరు గవాయి పాటయందు మిగుల ప్రఖ్యాతివడసినవారు. ఉత్తరదేశగానమును శాస్త్రీయముగ, మనోహరముగ పాడగలవారు. విచిత్రవేషధారణమందు వీరును పెక్కు బహుమతు లందినవారు. వీరును ఆంధ్ర మహాసభా సభ్యులే.

—ఆంధ్రపత్రిక-నాట్యకళానుబంధము, 23-10-1929.




దేవులపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారు





శ్రీ కృష్ణుడు — విజయరామరాజు. (ఆలోచనామందిరము)

శ్రీ కృష్ణతులాభారమున. — బొబ్బిలియుద్ధమున.

ఆంధ్రనాటకరంగమునను వన్నె గూర్చుచున్న నటశిఖామణులలో శ్రీయుత నరసింహారావుగారొకరు. వీరు కృష్ణామండలమునందలి గుడివాడకాపురస్థులు. నాటకకళ దేశమున కాపాదింపఁగల మహోజ్జీవశక్తిని వీరు గుర్తించి యున్నారు. తత్ప్రచారమునకై యహోరాత్రములు పాటుపడుచున్నారు.

ప్రజాహృదయాకర్షకమగు వ్యక్తిగాంభీర్యమును, వ్యక్తిగాంభీర్యమునకుఁ దగిన భావప్రదర్శనమును భాషాసౌష్ఠవమును, కంఠమాధుర్యమును అభినయకౌశలమును పరమేశ్వరుఁడు వీరి కనుగ్రహించినాఁడు. ఇంక వారిసంకల్పము సిద్ధిఁ జెందుటయం దసంభవ మేమున్నది? పరమేశ్వరుఁడు వీరికి చిరాయురభ్యున్నతు లొసంగి రక్షించుఁ గాక!

**గుండిమెడ వేంకట సుబ్బారావు.**